## మెడికల్ కాలేజీ పనులు ప్రారంభించాలి



కుత్బుల్లాపూర్, మార్చి 22 కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కళాశాల పనులను ప్రారంభించాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శనివారం జరిగిన చర్చలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం 20 ఎకరాలు సేకరించడం జరిగిందని, దానికి సంబంధించి హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా జీవో విడుదల చేయడం జరిగిందని, కాబట్టి ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ పనులను చేపట్టాలని కోరారు.

## స్టాలిన్‌ను కలిసిన శంభీపూర్ రాజు



దుండిగల్ : తమిళనాడు సీఎం స్టాలిన్ శనివారం చెన్నైలో ఏర్పాటు చేసిన ఫెయిర్ డీలిమిటేషన్ సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

# పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



టీబీ (క్షయ) అవగాహన ర్యాలీ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 22: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ చెందిన ఎండీ ఇర్ఫాన్‌కు రూ.75 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



ఆంజనేయస్వామి విగ్రహం కోసం ఎమ్మెల్యే కృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావుకు చెక్కును అందిస్తున్న అశోక్

### 24న క్షయ పై అవగాహన ర్యాలీ

సమాజంలో టీబీ (క్షయ) నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించనున్న మేడ్చల్ జిల్లా స్థాయి టీబీ (క్షయ) అవగాహన ర్యాలీ గోడపత్రికను ఎమ్మెల్యే కృష్ణారావు ఆవిష్కరించారు. కూకట్‌పల్లి రాందేవ్‌రావ్ వైద్యశాలలో 24న ఉదయం ప్రారంభం కానున్న.. అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య విభాగం పలువురు అధికారులు పాల్గొన్నారు.

### విరాళ మివ్వడం అభినందనీయం

కూకట్‌పల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహం కోసం కూకట్‌పల్లికి చెందిన మర్యాద అశోక్ రమాదేవి దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. శనివారం ఎమ్మెల్యే కృష్ణారావు చేతుల మీదుగా ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావుకు చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..400 ఏండ్ల పురాతన చరిత్ర కలిగిన రామాలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించడం జరిగిందని తెలిపారు. ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కోసం దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. సీతారాములు, ఆంజనేయ స్వామి వార్ల కృషితో దాతలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



గాయత్రినగర్ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

మూసాపేట : మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం తెలిపారు. శనివారం గాయత్రినగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఉమెన్స్ పార్క్ సున్నం చెరువు ప్రాంతాల్లో పర్యటించారు. మహిళా పార్కులో టెన్నిస్ కోర్టునెట్ వేయించాలని, ఓపెన్ జిమ్ పరికరాలు రిపేర్ చేయించాలని, పబ్లిక్ టాయిలెట్లు, భూగర్భ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, మంజీరా కనెక్షన్ ఏర్పాటు చేయాలని కార్పొరేట్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, రమణ, శ్రీనివాస్ రెడ్డి, కాశీనాథ్‌చారి, వెంకటేశ్వర్లు, టోపీ చారి, జితేందర్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి




జగద్గిరిగుట్ట : కార్మిక వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని సీపీఐ నాయకులు విమర్శించారు. ఏఐటీయూసీ నేతృత్వంలో ఇందిరాపార్కు వద్ద ధర్నాకు వెళ్తున్నారన్న ఆరోపణతో శనివారం జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ, సీపీఐ ప్రతినిధులు ఉమామహేశ్, శ్రీనివాస్, హరినాథ్, సాయిలు, స్వామిలను అరెస్ట్ చేశారు.



## సీఐ ఉపేందర్‌కు ప్రశంసా పత్రం

దుండిగల్ : బాచుపల్లి సీఐ ఉపేందర్‌కు పోలీస్ ప్రశంసాపత్రం దక్కింది. సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రివార్డు మేళాలో ఆయనకు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ప్రశంస పత్రం అందజేశారు. గతంలో సీఐగా పనిచేసిన కడ్తాల్, తలకొండపల్లి, చేవెళ్ల, షాబాద్, ధరూర్ పీఎస్ పరిధిలోని రెండు హత్య కేసుల్లో విస్తృత దర్యాప్తు చేసి, నిందితులకు జీవిత ఖైదు పడేలా చేశారు. ఉపేందర్ ఇప్పటివరకు ఎనిమిది మంది నేరస్తులకు జీవితఖైదు పడడంలో విశేష కృషి చేశారు.

## ఎంఎల్ఆర్ ఐటీ కళాశాలలో అవగాహన సదస్సు



సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

దుండిగల్ : ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విభాగంతో కలిసి మేధో సంపత్తి ఫెసిలిటేషన్ సెంటర్ (ఐపీఎఫ్‌సీ), ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిందని కళాశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమానికి భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ నిధులు సమకూర్చిందన్నారు. ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఐపీఎఫ్‌సీ హెడ్, డా.ఎ.వివేక్ ఆనంద్, డా. ఎంఎస్ఎన్ గుప్తా మేధో సంపత్తి విద్యను పెంపొందించడంలో చేసిన కృషికి అభినందించారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కే.శ్రీనివాస్ రావు, కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన అధిపతులు పాల్గొనగా ఎంఎస్ఎంఈ నోడల్ ఆఫీసర్ బిస్ట్, డెవలప్‌మెంట్ , ఫెసిలిటేషన్ ప్రతినిధి విజయ భాస్కర్ ,తెలంగాణ ప్రభుత్వ జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యుడు , ఐపీఏబీ మాజీ సాంకేతిక సభ్యుడు (ట్రేడ్‌మార్క్‌లు) విజయ్ కుమార్ మాక్యం తో జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌తో కార్యక్రమం ముగిసింది.



## సందడిగా కేఎల్ఎం ఆక్సీవా పిన్వెస్ట్ రజతోత్సవం

కొండాపూర్, మార్చి 22 : ప్రముఖ ఫైనాన్స్ సంస్థ కేఎల్ఎం ఆక్సివా ఫిన్ వెస్ట్ రజతోత్సవం శనివారం హైటెక్ సిటీ లోని హోటల్లో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ భారత దౌత్యవేత్త , రిటైర్డ్ ఐఎఫ్ఎస్సీ టి.పి. శ్రీనివాసన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వేడుకలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లకు చెందిన సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో మనోజ్ రవి, జోనల్ మేనేజర్ బుత్ర నాగేంద్ర, రీజినల్ హెడ్స్ పాల్గొన్నారు.

## రైజ్ ఆఫ్ శక్తి సాధికారతకు నిదర్శనం



మాదాపూర్ : మేఘ దినేశ్ రాసిన పుస్తకం రైజ్ ఆఫ్ శక్తి అని, స్థితిస్థాపకత, సాధికారతకు లోతైన నిదర్శనమని ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ శిఖా గోయల్ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ' ది రైజ్ ఆఫ్ శక్తి ' పుస్తకాన్ని ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఐపీఎస్, డైరెక్టర్ జనరల్, ఉమెన్ సేఫ్టీ వింగ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయల్, ఐటీ పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ది రైజ్ ఆఫ్ శక్తి వ్యవస్థాపకురాలు, రచయిత్రి మేఘ దినేశ్ తో కలిసి ప్రారంభించారు.

## ప్రపంచ జల దినోత్సవం..



దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం 'ప్రపంచ జల దినోత్సవం' (వరల్డ్ వాటర్ డే) నిర్వహించారు. ' యూత్ ఫర్ సేవ ' వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నీటి సద్వినియోగం, కాలుష్య నివారణ, వాన నీటి సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. వాననీటిని సంరక్షిద్దామని, నీటి వనరులను కాలుష్యం నుండి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో పిచ్చుకలు , పక్షుల నీటి అవసరాలకై నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో చెట్లకు నీటి కుండీ(ఉట్టి) ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ కుండీల్లో నీరు నింపుతామని తెలిపారు. కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ వలంటీర్లు డా. ఎంఆర్ఎస్. రాజు, శ్రీనివాస్ భరత్ ముఖ్, సత్య కాటేపల్లి, కల్యాణి, భారతి, రామ నారాయణ, లక్ష్మీ రామారావు, నవీన్ చంద్ర, మధు, శ్రీనివాస్, సూర్యనారాయణ, స్వయంసేవకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## బంగారం కొనుగోలు చేస్తానంటూ ..

కొండాపూర్ : బంగారం కొనుగోలు చేస్తానంటూ ఇద్దరు వ్యాపారులను ఓ వ్యక్తి బోల్తా కొట్టించాడు. 500 గ్రాముల బంగారు బిస్కెట్లు, 18వేల అమెరిన్ డాలర్లతో ఉడాయించాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం.. నార్సింగికి చెందిన బంగారు వ్యాపారి చంద్రశేఖర్ బంగారు ఆభరణాలను విక్రయిస్తుంటాడు. 20న చంద్రశేఖర్ గచ్చిబౌలిలోని డీఎల్ఎఫ్ సమీపంలోని సితార హోటల్‌కు వెళ్లాడు. డీ స్టీవ్ గాడ్ విన్ పరిచయం అయ్యాడు. తనకు 500 గ్రాముల బంగారు బిస్కెట్లు, 18 వేల అమెరిన్ డాలర్లు కావాలని స్టీవ్ చెప్పాడు. నమ్మిన చంద్రశేఖర్ తన స్నేహితుడు రఫీకి తెలిపాడు. విన్ కోరిన విధంగా 21న అతనికి ఫోన్ చేశారు. తర్వాత బంగారం, డాలర్లతో స్టీవ్ పరారయ్యాడు. వ్యాపారులు గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు ఉపయోగించిన కారుపై కూపీ లాగగా, కొండాపూర్ లో అద్దెకు తీసుకున్నట్లు గుర్తించారు. పాస్ పోర్టు ఫొటో, గుర్తింపు కార్డు ఆధారంగా నిందితుడిని బెంగళూరుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలి



జడ్సీ అపూర్వ చౌహాన్ కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 22: హైదర్ నగర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 145,163 లోని వివిధ కాలనీలలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు కోరారు.

శనివారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను వివిధ సొసైటీల అధ్యక్షులతో కలిసి కార్పొరేటర్ శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదర్ నగర్ గ్రామం సర్వేనంబర్ 145, 163ల పరిధిలో.. వసంత నగర్ కాలనీ, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ ఫేజ్ -1 అండ్ 2, సీబీసీఐడీ కాలనీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, డైమండ్ ఎస్టేట్స్ లాంటి కాలనీలు ఏర్పడ్డాయన్నారు. 35 ఏండ్లుగా ఈ కాలనీల్లో వేలాది భవన నిర్మాణాలు జరిగాయన్నారు.

ప్రస్తుతం భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకుంటే.. సంబంధంలేని కారణాలతో అనుమతులు ఇవ్వడం లేదని, దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఆటంకాలు లేకుండా జీహెచ్ఎంసి అనుమతులను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. కృష్ణా రెడ్డి, ఐడీపీఎల్ ఎంప్లాయీస్ కో - ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎర్ర నాగేశ్వరరావు, సభ్యుడు వర్మ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ అధ్యక్షులు హనుమంతరావు, సభ్యుడు నాని ఇతర కాలనీల అసోసియేషన్‌ల సభ్యులు పాల్గొన్నారు.

## భద్రతకు మారుపేరు సెక్యూరిటీ గార్డ్



మాట్లాడుతున్న బాలానగర్ సీఐ నరసింహారాజు

బాలానగర్, మార్చి 22 : భద్రతకు మారుపేరు సెక్యూరిటీ గార్డ్ విధులు అని బాలానగర్ సీఐ నరసింహారాజు అన్నారు. శనివారం ఎస్ఎంఆర్ వినయ్ క్యాపిటల్ కాంప్లెక్స్ లో యాక్షన్ గ్రూప్ సంస్థ (సెక్యూరిటీ గార్డ్) కార్యాలయంలో అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం ఎక్కువ కావడం వల్ల నేరాలు అదే స్థాయిలో పెరుగుతున్న సందర్భంలో సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తక్కువ జీతం- ఎక్కువ బాధ్యతలతో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ లకు ఈఎస్ఐ, పీఎఫ్ అందజేసి ఆయా కుటుంబాలకు భరోసాగా నిలవాలని యాక్షన్ గ్రూప్ సంస్థ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో యాక్షన్ ఫోర్స్ సెక్యూరిటీ సంస్థ చైర్మన్ అబ్దుల్ సుభాని, సంస్థ డైరెక్టర్ అబ్దుల్ యూసుఫ్, ఎస్సై మహమ్మద్ హాజీ మియా, సెక్యూరిటీ సూపర్వైజర్లు సెక్యూరిటీ కార్డులు పాల్గొన్నారు.

## కూచిపూడి, భరతనాట్య ప్రదర్శన



మాదాపూర్ లోని శిల్పారామంలో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భరతనాట్య గురువులు నిత్యానంద రామ్ శిష్యబృందం ఐషు, తేజస్విని, శ్రేయ, ఆద్య, హర్షిత, యశస్వి, ప్రశస్తి, శాన్వి, వలిక, క్రిష, త్రిశిక నట్యప్రదర్శన ఇచ్చారు. అనంతరం సునీతా దివాకరుని శిష్య బృందం ఆపేక్ష, ఆరోహి, ధన్విక, నిత్యా హేమ, పరిణిక, రిత్విక, రుషిక, శాన్విత, శాన్వి, స్తోత్ర , శ్రుతి, తన్వి కూచిపూడి ప్రదర్శన ఆద్యాంతం అలరించింది.

- కొండాపూర్

## ఆకట్టుకున్న వేసవి వెన్నెల



మాదాపూర్, మార్చి 22 : అన్నమయ్యపురంలో అన్నమయ్య ఆరాధన సందర్భంగా పద్మశ్రీ, డా. శోభారాజు ఆధ్వర్యంలో వేసవి వెన్నెల ఉచిత అన్నమయ్య కీర్తనల కార్యక్రమన్ని శనివారం ప్రారంభించారు. ఐదు నుంచి అరవై ఏండ్ల వరకు వంద మంది శిష్యులుగా అన్నమయ్య కీర్తనలు నేర్చుకునేందుకు హాజరవడం విశేషం.



జీడిమెట్ల : జీడిమెట్ల పీఎస్ పరిధిలో సైకిల్ పోయిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెతికి అప్పగించే ప్రయత్నంలో పూర్తిగా డ్యామేజ్ అయిందని తెలుసుకొన్న సీఐ గడ్డం మల్లేశ్ దాతల సహకారంతో కొత్త సైకిల్ కొని బాధిత బాలుడు సహర్ష్‌కి అందించారు.

## వరదనీటి పైపులైన్ పనులు చేయాలి



బాలానగర్ : వరదనీటి పైపులైన్ పనులు సమగ్రంగా చేయకపోవడం వల్ల చిన్నవర్షానికి రహదారి చెరువును తలపించిందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం గడ్డి చేను సమీపంలో నీరుసాఫీగా వెళ్లేందుకు నిర్మించిన వరద నీటి కాలువను పరిశీలించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా రహదారి చెరువును తలపించడం సిగ్గుచేటు అన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
I.A.No. 878 OF 2018
IN
O.S.No. 1886 OF 2018
BETWEEN:
**Ch. Saidulu & another** ...Petitioners / Plaintiffs
AND
**Pulagam Venkata Satyanarayana Reddy & 12 others** ...Respondents / Defendants
To
**2. Gade Prema Rani,** W/o. G.Inna Reddy, R/o. Mariyapuram Village, **(D-7)** Narasapuram Post, Cheryal Tq., Narmita Mandal, Warangal District, Presently Residing at H.No. 13/1/67/9/C/1, Avanthi Nagar, Thota Moti Nagar, Balanagar, Moosapet, Ranga Reddy District.
You are hereby informed that the Petitioners/ Plaintiffs had instituted the above suit against you i.e., Respondents / Defendants No. 5, 7 & 11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide I.A.No. 878/2018 seeking for the relief of restraining you and other respondents / defendants from changing the physical features of the petition schedule-C, D & E Properties which are part and parcel of the Suit Schedule-A & B Properties till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above petition / suit is stood posted to 08-04-2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30 a.m., on 08-04-2025 without fail. If you don't attend the case on that date, the said petition / suit will be decided in your absence. Hence this Notice.
By order of the Court
**Sd/- (GAJJALA VENKATA REDDY), Advocate**
Plot No. 80/B, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyderabad-500 102, **Mobile: 9989286688.**

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
I.A.No. 880 OF 2018
IN
O.S.No. 1886 OF 2018
BETWEEN:
**Ch. Saidulu & another** ...Petitioners / Plaintiffs
AND
**Pulagam Venkata Satyanarayana Reddy & 12 others** ...Respondents / Defendants
To
**2. Gade Prema Rani,** W/o. G.Inna Reddy, R/o. Mariyapuram Village, **(D-7)** Narasapuram Post, Cheryal Tq., Narmita Mandal, Warangal District, Presently Residing at H.No. 13/1/67/9/C/1, Avanthi Nagar, Thota Moti Nagar, Balanagar, Moosapet, Ranga Reddy District.
You are hereby informed that the Petitioners/ Plaintiffs had instituted the above suit against you i.e., Respondents / Defendants No. 5, 7 & 11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide 1.A.No. 880/2018 seeking for the relief of restraining you and other respondents/defendants from interfering into the Petition Schedule-F Property which is the part and parcel of the Petition Schedule-A Property till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above petition / suit is stood posted to 08-04-2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said Court at 10.30 a.m. on 08-04-2025 without fail. If you don't attend the case on that date, the said petition / suit will be decided in your absence. Hence this Notice.
By order of the Court
**Sd/- (GAJJALA VENKATA REDDY), Advocate**
Plot No. 80/B, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyderabad-500 102, **Mobile: 9989286688.**

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
I.A.No. 879 OF 2018
IN
O.S.No. 1886 OF 2018
BETWEEN:
**Ch. Saidulu & another** ...Petitioners / Plaintiffs
AND
**Pulagam Venkata Satyanarayana Reddy & 12 others** ...Respondents / Defendants
To
**2. Gade Prema Rani,** W/o. G.Inna Reddy, R/o. Mariyapuram Village, **(D-7)** Narasapuram Post, Cheryal Tq., Narmita Mandal, Warangal District, Presently Residing at H.No. 13/1/67/9/C/1, Avanthi Nagar, Thota Moti Nagar, Balanagar, Moosapet, Ranga Reddy District.
You are hereby informed that the Petitioners/ Plaintiffs had instituted the above suit against you i.e., Respondents / Defendants No. 5, 7 & 11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide I.A.No. 879/2018 seeking for the relief of restraining you and other respondents / defendants from alienating the Petition Schedule-A & B Properties to third parties till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above petition / suit is stood posted to 08-04-2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said Court at 10.30 a.m. on 08-04-2025 without fail. If you don't attend the case on that date, the said petition / suit will be decided in your absence. Hence this Notice.
By order of the Court
**Sd/- (GAJJALA VENKATA REDDY), Advocate**
Plot No. 80/B, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyderabad-500 102, **Mobile: 9989286688.**

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
O.S.No. 1886 OF 2018
BETWEEN:
**Ch. Saidulu & another** ...Plaintiffs
AND
**Pulagam Venkata Satyanarayana Reddy & others** ...Defendants
To
**2. Gade Prema Rani,** W/o. G.Inna Reddy, R/o. Mariyapuram Village, **(D-7)** Narasapuram Post, Cheryal Tq., Narmita Mandal, Warangal District, Presently Residing at H.No. 13/1/67/9/C/1, Avanthi Nagar, Thota Moti Nagar, Balanagar, Moosapet, Ranga Reddy District.
You are hereby informed that the Plaintiffs had instituted the above suit against you i.e., Defendants No. 5, 7 & 11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein. The summons were also sent to you to the above said address several times in the above suit from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above suit is stood posted to 08-04-2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said Court at 10.30 a.m. on 08-04-2025 without fail. If you don't attend the case on that date, the said suit will be decided in your absence. Hence this Notice.
By order of the Court
**Sd/- (GAJJALA VENKATA REDDY), Advocate**
Plot No. 80/B, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyderabad-500 102, **Mobile: 9989286688.**